ఈనాడు
అమరావతి
సోమవారం 20 నవంబరు 2017 20 పేజీలు

# రాధాకృష్ణమూర్తికి సన్మానం

**గోరంట్ల, న్యూస్‌టుడే:** అమరావతి రోడ్డు హిందూ ఫార్మసీ కళాశాల ఛైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి ఇటీవల కేంద్ర ప్రభుత్వ జాతీయ ఔషధ మండలి (పీసీఐ) సభ్యునిగా నియమితులైనందుకు ఆదివారం కళాశాలలో ఘనంగా సన్మానించినట్లు కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. మధుసూదనరావు, కార్యదర్శి జూపూడి రంగరాజులు తెలిపారు. సమావేశానికి హిందూ కళాశాల, హైస్కూల్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ జి. శివరామకృష్ణప్రసాద్ అధ్యక్షత వహించారు.




రాధాకృష్ణమూర్తి దంపతులను సన్మానిస్తున్న వీసీ రాజేంద్రప్రసాద్ తదితరులు

ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఎ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాధాకృష్ణమూర్తి యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా, మెడికల్ బోర్డు ఛైర్మన్‌గా చేసిన సేవలను కొనియాడారు. ఏసీఎస్ అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ టి. వి. నారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ఫార్మసీ కళాశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనను కోరారు. యోగి వేమన యూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ బి. శ్యాంసుందర్, ఆంధ్ర యూనివర్సిటీ ఫార్మాస్యూటిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ కె. వి. రమణమూర్తి, సాహితి సమాఖ్య అధ్యక్షుడు ఎస్. వి. ఎస్. లక్ష్మీనారాయణ, హిందూ కళాశాల కమిటీ సభ్యులు మాజేటి ముత్యాలు, మాధవపెద్ది శేఖర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, రాఘవశర్మ, శ్రీనివాస రెడ్డి, జిల్లాలోని వివిధ ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్ మాట్లాడి తమ అభినందనలు తెలియజేశారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణం, వైస్‌ప్రిన్సిపాల్స్ పి. సీతారామయ్య, ఎ. సునీత తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.